# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 21.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 196 ‖ వెల (Price) రూ.6.50


శనివారం, సూర్యోదయం: 6-41, సూర్యాస్తమయం: 5-47. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి పగలు 12-21 వరకు, తదుపరి సప్తమి. నక్షత్రం: పూర్వఫల్గుణి పూర్తి. వర్జ్యం: పగలు 12-36 నుంచి పగలు 2-21 వరకు. రాహుకాలం: ఉదయం 9-28 నుంచి ఉదయం 10-51 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-42 నుంచి ఉదయం 8-10 వరకు. అమృతకాలం: రాత్రి 11-10 నుంచి రాత్రి 12-56 వరకు.

## సంకెళ్లు తెగిన సంబురం.. కన్నీళ్లు ఒలికిన ఉద్వేగం

- 37 రోజులు జైల్లోనే మగ్గిన లగచర్ల రైతులు.. కంది జైలు నుంచి 17 మంది విడుదల
- కుటుంబసభ్యులను చూసి కన్నీటిపర్యంతం .. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- కుట్రపూరితంగా కేసులు పెట్టారని ఆగ్రహం .. ఫార్మాకు భూములివ్వబోమని స్పష్టీకరణ

› 10



ఫార్మా వ్యతిరేక పోరాటంలో 37 రోజులు జైల్లో ఉండి, శుక్రవారం విడుదలైన లగచర్ల రైతు.. నిండు గర్భిణి అయిన తన భార్య జ్యోతిని చూసి ఉద్వేగానికి లోనైన దృశ్యం



### అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

› 8

### ఫుడ్ పాయిజన్‌కు విద్యార్థిని బలి

బీసీ హాస్టల్‌లో మధ్యాహ్న భోజనం తర్వాత అస్వస్థత

దవాఖానకు తరలించేలోపే డీఎడ్ విద్యార్థిని మృత్యువాత

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో విషాదం › 8

### సిరిసిల్లలో మరో నేతన్న బలవన్మరణం

› 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 80 | 91 | 164 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 113 | 186 |

Conditions Apply

Issued in the interest of consumers


# ఏసీబీ ఎఫ్ఐఆర్.. ఈడీ తయ్యార్!

## రేవంత్-బీజేపీ కుమ్మక్కు!



## 30 దాకా అరెస్ట్ చెయ్యొద్దు

- ‘ఈ-రేసింగ్’పై హైకోర్టు ఆదేశం.. కేటీఆర్‌కు ఊరట
- ఎఫ్ఐఆర్‌లో ప్రాథమిక అంశాలు లోపించాయి
- ప్రభుత్వ ఒప్పందాలను లోతుగా పరిశీలించాలి
- ధర్మాసనం వ్యాఖ్యలు.. విచారణ 27కు వాయిదా

› 2

### ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై ఈడీ కేసు

ముసుగు మరోసారి తొలగిపోయింది. చీకటిబంధం గుట్టు మళ్లీ రట్టయ్యింది. బయటకు చెప్పక పోయినా రేవంత్-బీజేపీ దోస్తానా పదే పదే బయటపడుతూనే ఉన్నది. కేటీఆర్‌పై ఆగమేఘాల మీద ఈడీ కేసు నమోదు కావడం వెనుక కూడా ఏ ‘ఫార్ములా’ పనిచేసిందో బహిరంగ రహస్యమే!

సివిల్ సప్లయ్‌లో స్కాం జరిగిందని ఈడీ, సీబీఐ, కేంద్రానికి ఫిర్యాదు చేస్తే.. ఆరునెలలుగా విచారణే లేదు! మంత్రి పొంగులేటి ఇంటిపై దాడులు జరిపి 80 రోజులు దాటినా.. నేటికీ ఈడీ స్పందించలేదు. ఏం దొరికిందో చెప్పలేదు! సీఎం బామ్మర్ది కంపెనీ ద్వారా అమృత్ స్కీంలో స్కాం జరిగిందని ఢిల్లీకి వెళ్లి మరీ బీఆర్ఎస్ ఫిర్యాదు చేసినా.. ఈడీ అటువైపే చూడలేదు! అనుచిత లబ్ధిపై ఫిర్యాదులెన్ని వచ్చినా కేంద్ర దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగనేలేదు!

ఈ-రేసింగ్‌లో అవినీతే జరగలేదని నిపుణులు చెప్తున్నమాట. ఇందులో అవినీతేమీ లేదని సాక్షాత్తు మంత్రి పొన్నమే చెప్తున్నారు. అయినా వ్యక్తిగత దుగ్ధ! రాజకీయ కక్ష! కేసుపెట్టి వేధించాలనుకున్న రేవంత్‌కు ఢిల్లీ కూడా అనుమతించినట్టే ఉన్నది. ఈ-రేసింగ్ జరిగిన 14 నెలల తర్వాత ప్రభుత్వం దర్యాప్తునకు సిద్ధమైంది. ఫిర్యాదు అందిన గంటల్లోనే ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎఫ్ఐఆర్‌లో ఏమున్నదో కూడా తెల్వకముందే, కోర్టులో విచారణ జరుగుతుండగానే ఈడీ సూపర్‌ఫాస్ట్‌గా కేసు నమోదు చేసింది. ఈ కథాక్రమం చూస్తే కాంగ్రెస్-బీజేపీ రాజకీయ రచన అర్థమవుతూనే ఉన్నది.

- ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగానే ఈసీఐఆర్
- పూర్తి వివరాలివ్వాలని ఏసీబీ డీజీకి లేఖ
- త్వరలో కేటీఆర్‌కు నోటీసులిచ్చే చాన్స్

హైదరాబాద్, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ): ఫార్ములా ఈ-కార్ రేసులో జరిగిన చెల్లింపుల వ్యవహారంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావుతోపాటు › 2వ పేజీలో

### ఈడీ.. ఎందుకింత హడావుడి?

న్యాయ నిపుణుల విస్మయం › 2

### తెలంగాణ ఇమేజ్ రేవంత్‌తో డ్యామేజ్!

- నష్టాన్ని ఆపడం కాదు.. రేవంత్ తుగ్లక్ చర్యలతో రాష్ట్రానికి 600 కోట్ల నష్టం
- అసెంబ్లీలో అబద్ధాలు చెప్పిన రేవంత్ తప్పులెత్తి చూపినందుకే అక్రమ కేసు
- అవినీతే లేనిచోట ఏసీబీ విచారణా?
- 24 గంటల్లోనే ఈడీ ఎట్లా వచ్చింది?
- కాంగ్రెస్-బీజేపీ దోస్తీకి నిదర్శనం ఇదే
- విలేకరుల సమావేశంలో హరీశ్ ఫైర్

› 6





